# నేడు శివ కళ్యాణం





● శివ పార్వతుల కళ్యాణానికి రారండి ● విద్యుత్తు దీపాలతో అలంకరణ చేసిన శివాలయం ● ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు అన్నావజ్జుల సూర్య ప్రకాష్ ● ప్రారంభమైన 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి25:** నర్సింహులపేట మండల కేంద్రంలో కాకతీయులు నిర్మించబడిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ రాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం. శివరాత్రి సందర్భంగా 19వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.**ఆలయ చరిత్ర ....** కాకతీయుల కాలంలో వివిధ ప్రాంతాల్లో అనేక శివాలయాలు నిర్మించారు.అందులో భాగంగానే నర్సింహులపేట మండల కేంద్రంలో కూడా శివాలయం నిర్మించారు.వైభోపేతంగా సాగిన ఆలయంగా చరిత్ర పేర్కొంటుంది.కానీ మధ్యలో కొన్ని అనివార్య కారణాల రీత్యా దేవాలయం మూతబడింది.అలా ఉన్నటువంటి ఆలయాన్ని మళ్లీ పునర్ ప్రతిష్ట చేసి ప్రారంభించాలన్న సంకల్పంతో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అన్నావజ్జుల సూర్య ప్రకాష్ ఆయనతో పాటు కొంత



ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ

మంది దాతల సహకారంతో ఆలయానికి పునర్ ప్రతిష్ట చేసి ప్రారంభించారు.నవగ్రహా,శని పూజలను కూడా ఇక్కడ నిర్వహించడంతో భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడకు వచ్చి పూజలు చేసుకోవడంతో కోరిన కోరికలునెరవేరుతున్నాయి.ఇరుగు పొరుగు జిల్లాల నుండి కూడా భక్తులు వస్తుండడంతో ఆలయ అభివృద్ధి మరింత పెరుగుతూ వస్తోంది.**కార్యక్రమాలు..** 25మంగళవారం రోజున గణపతి పూజ, పుణ్యాహావచనము, నవగ్రహా రాధన,ఆవాహనాదేవతా పూజ,26న ఉదయం రుద్రాభిషేకం,చండీ హెూమం, పూర్ణాహుతి,అష్టోత్తర శతకలిషాభిషేకం,రాత్రి 8 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం,రాత్రి 12 గంటలకు లింగోద్భావ కాల అష్టోత్తర శత కలిశాభిషేకములు జరుగును.27న గురువారం మహా రుద్రాభిషేకం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు జరుగుటకు ఏర్పాట్లు చేసినట్లు ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మ తెలిపారు.

**ఆలయ నిర్వాహకులు అన్నావజ్జుల సూర్యప్రకాష్**

శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి



వస్తారని ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు అన్నావజ్జుల సూర్యప్రకాష్ తెలిపారు.శివాలయం ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ మాట్లాడుతూ నేడు శివ కళ్యాణం ప్రారంభం కావున రాత్రి 8 గంటలకు శివపార్వతులు కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు అభిషేకాలు కుంకుమ అర్చనలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



ఆలయ నిర్వాహకులు అన్నావజ్జుల సూర్య ప్రకాష్.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**తొలి అక్షరం/పాపన్నపేట ఫిబ్రవరి 25:** చిన్న నీటి పారుదల ప్రాజెక్టు లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం ఘనపూర్ ఆనకట్ట నీటి లో ఓ (30) సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం కనుగొన్నట్లు మృతదేహం పై పచ్చని టీ షర్ట్, నల్లని షర్ట్ నెక్కరు ధరించి ఉన్నట్లు స్థానికులు గమనించి పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈత గాళ్ళ సహాయంతో నీటినుండి వెలికి తీసి ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో పంచనామా నిర్వహించిపోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా మృతుడి ఆనవాళ్లు గుర్తించి పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ చరవని నం 8712657930కు సంప్రదించాలని కోరారు

## వాహనాల తనిఖీలో దొరికిన ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్

● కోర్టు ముందు హాజరు పరిచిన మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్



**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 25:** మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ సెంటర్ నందు మరిపెడ మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా బైక్ లాక్ వేసి హ్యాండిల్ లాక్ వెయ్యని బైక్ లను దొంగిలిస్తునా ఇద్దరు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి రెండు స్ప్లెండర్ ప్లస్ బైక్ లను స్వాదినం చేసుకొని వారిని ఇద్దరినీ గౌరవ తొర్రూర్ కోర్టు ముందు హాజరు పరిచి జైలు కు పంపించడం జరిగింది అని మరిపెడ ఎస్సై బోలగాన్ని సతీష్ గౌడ్ తెలిపారు.అలాగే నిందితుల నుంచి స్వాదినం చేసుకున్న బైక్ ల వివరాలు స్ప్లెండర్ ప్లస్ కంపెనీ బైక్, నెంబర్. TS-26-A-3789 స్ప్లెండర్ ప్లస్ కంపెనీ బైక్, నెంబర్ . AP-20-AE–7998 అని తెలిపారు

## పట్టభద్రులు నరేందర్ రెడ్డికి పట్టం కట్టాలి

**తొలి అక్షరం/కమాన్ పూర్:** కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ కమాన్ పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ నాయకులు పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, సింగిల్ విండో చైర్మన్ ఎనగంటి భాస్కర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, సయ్యద్ ఇక్బాల్, అనవేన లక్ష్మీరాజ్యం, బొజ్జ సాగర్, గెల్లు లింగయ్య, చాట్ల రాయమల్లు, నక్క శంకర్, సామ్రాట్ రాజేష్, అహ్మద్, నీల రాజయ్య, మల్యాల నరేష్, మల్యాల చిన్న తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు లల్లు, మల్యాల మహేష్, పంజా సాయిరాం, తాటికొండ రాజశేఖర్ పాల్గొన్నారు.



# రోడ్లను కబ్జా చేస్తారు ఇల్లు కట్టేస్తారు

● షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు ● అధికారుల పర్యవేక్షణ లేక యదేచ్ఛగా ఇళ్ల నిర్మాణాలు ● 30 ఫీట్ల రోడ్డును కబ్జా చేస్తూ 10 ఫీట్లు గల్లీ గా గా తయారు చేశారు ● ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి25:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోతుంది అక్రమార్కులకు అడ్డుకట్టవేసె వారు ఎవరు లేకుండా పోయారు. ఏ వీధిలో చూసిన రోడ్లను కబ్జ చేస్తూ పార్కింగ్ సెల్లార్లను వదిలేయకుండా బాల్కనీలను పెంచి బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా దర్జాగా ఇల్లు కట్టేస్తున్నారు ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరేసినట్లు వేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్ లకు సూచించిన వారిలో కదలిక కనిపించడం లేదు షాద్ నగర్ మున్సిపల్ అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో అక్రమ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎక్కడ ఇళ్ల నిర్మాణం జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిద్రమత్తులో తూగుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రాజకీయ నాయకుల



వత్తిళ్లకు లోనై మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలు అడుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కొందరు పార్కింగ్ కు సెల్లార్లను వదిలేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టి యదేచ్ఛగా అద్దెక్కించుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించాలని స్థానికులు కోరుతున్నారు. భూముల ధరకు రెక్కలు రావడంతో కొందరు రోడ్డును కబ్జా చేస్తూ ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. తాజాగా రాఘవేంద్ర కాలనీ భాగ్యనగర కాలనీ లలో దాదాపు నలభై సంవత్సరాల క్రితం ఎల్ పి నెంబర్లతో 33 ఫీట్ల వైశాల్యం గల రోడ్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా రూపొందించడం జరిగింది. అప్పటికే ఈ కాలనీలో చాలా నిర్మాణాలు జరిగిన అక్కడక్కడ మిగిలిపోయిన కొన్ని ప్లాట్ లలో ప్రస్తుతం కొంతమంది ఇండ్లను నిర్మిస్తున్నారు. 33 ఫీట్లు గా ఉన్న రోడ్లను కబ్జా చేస్తూ ఇల్ల నిర్మాణాలను చేపడుతున్నారు.దర్జాగా రోడ్లను ఆక్రమించి ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో కొన్ని రోడ్లు కనుమరుగవగా మరికొన్ని రోడ్లు మాత్రం 33 ఫీట్ల రోడ్లు కాస్త 10 ఫీట్ల రోడ్లుగా కుచించుకుపోయాయి. దీనిని అడిగే వారు లేరు అడ్డు చెప్పేవారు లేరు దీనికి కారణం మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఇప్పటికైనా ఇలాంటి నిర్మాణాలకు అడ్డుకట్ట పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నానాటికి కాంక్రీట్ జంగల్ గా తయారవుతున్న ఈ నగరంలో తిరగడానికి దేవుడెరుగు కాస్తంత వర్షం వర్షం పడిందంటే నీరు బయటకు పోకుండా చెరువుల మాదిరి కాలనీలు తయారవుతున్నాయి. అక్రమ



నిర్మాణాల కోసం కొందరు అధికారుల చేతులు తడుపుతూ నాయకుల అండతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. నగరంలో మూడంతస్తులకు పైగా నిర్మాణాలు చేపట్టాలంటే ఆ ఆ భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేంత స్థలం ఇంకుడు గుంతలు సెల్లార్లు భవిష్యత్ రోడ్ ల విస్తరణ అనుకూలంగా ఉండాలి.కానీ ఇవేమీ పాటించకుండానే ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నారు అయితే నిర్మాణాల్లో రాజకీయం జోక్యం ఎక్కువ అవ్వడంతో అడ్డు అదుపు లేకుండా పోయింది ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అక్రమ కట్టడాలకు చర్యలు ఎక్కడ అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అక్రమార్కులు నిబంధనలు గాలికి వదిలేసి కొంతమంది బడా నాయకుల అండదండలు ఉండడంతో పనులు కానిచ్చేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీ గండిపడుతుంది. అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో అధికారులు చెప్పిన వారిలో కదలిక కనిపించడం లేదు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. విధులను ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని అధికారులకు ఫిర్యాదులు చేసే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

# ఈఓ వైఖరికి నిరసనగా కలెక్టర్ ఎదుట బైటాయించిన జర్నలిస్టులు

**తొలి అక్షరం/పాపన్నపేట ఫిబ్రవరి 25:** ఈఓ చంద్ర శేఖర్ వైఖరి ని నిరసిస్తూ జిల్లా కలెక్టర్ ముందు విలేకరులు బైటాయించిన సంఘటన మంగళ వారం ఏడు పాయల్లో చోటు చేసు కుంది. ఈ నెల 26 నుండి ఏడు పాయల లో జరుగ నున్న మహా జాతరకు సంభందించి ఈఓ తమకు ఎలాంటి సమా చారం ఇవ్వడం లేదని కలెక్టర్ రాహుల్ రాజ్ కు చెప్పారు. జిల్లా అధి కారులతో సమన్వయ కమిటీ సమా వేశాలు , జరిగినా వివరాలు తెలపడం లేదని అన్నారు. ఏడు పాయల్లో నెల కొన్న సమ స్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ జర్న లిస్టులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, మెదక్ ఆర్డీఓ దృష్టికి తీసు కెళ్ళాలని సూచించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇక ముందు జర్న లిస్టు లకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని హామీ ఇవ్వడం తో, వారు నిరసన విరమించారు. ఆందోళనలో ఐ జేయూ రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్, శివ చరణ్ సింగ్,సుమన్, నర్సింలు , మల్లేశం, భాస్కర్, శ్రీను, శ్యామ్, తది తరులు పాల్గొన్నారు.



